


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 29 జనవరి 2025 4 పేజీలు




### కష్టపడి చదివి విద్యార్థులు

# ఉన్నత స్థానాలను పొందాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి**

విద్యార్థులుకష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం, స్పోర్ట్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కష్టపడి ప్రతీరోజూ చదవాలని, పరీక్షలకు కేవలం 30 రోజుల వ్యవధి మాత్రమే ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సు లను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా సాగాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల్లో నీ ఎంపిక చేసిన విద్యార్థులకు జే.ఈ.ఈ. వంటి పరీక్షలలో సీటు సాధించేందుకు కోచింగ్ తరగతులు ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా అనుభవజ్ఞులైన ఉపాద్యాయులచే కోచింగ్ తరగతులు నిర్వహించుటకు(మిగతా 2లో)








## సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరణ

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతుల మీదుగా

**సూర్య కామారెడ్డి**

సూర్య దినపత్రిక సూర్య డైరీని మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ(మిగతా 2లో)



సూర్య దిన పత్రిక 2025 డైరీని ఆవిష్కరించిన నిజామాబాద్ జిల్లా జడ్జి

### నూత్‌పల్లి, తొండాకూర్ పాఠశాలలను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### - నందిపేట్ పీ.హెచ్.సీ సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నందిపేట మండలంలోని నూత్ పల్లి, తొండాకూర్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నూత్ పల్లి లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. అన్నం సరిగా లేకపోవడానికి గమనించిన కలెక్టర్, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నాసిరకంగా ఉండడం,బస్తాలకు ట్యాగ్ లు లెకుండా చిరిగిపోయి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాసిరకం



బియ్యం స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యాబోధన తీరును గమనించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు (మిగతా 2లో)



## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను గ్రామాలలో ప్రతి ఒక్కరికి వివరించాలని, నుతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(మిగతా 2లో)



## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

### - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య- బిక్కనూర్**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. మండలంలోని మోటాటిపల్లికి చెందిన పార్టీ కార్యకర్తలు భీమరి రాజయ్య, బోయిని సత్యం లు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ (మిగతా 2లో)



# కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థానాలను పొందాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కోచింగ్ లో హాజరయ్యే అవకాశం కల్పించికోవాలని తెలిపారు. దాతల సహకారంతో కళాశాలకు అవసరమైనవి సమకూర్చుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి షేక్ సలాం మాట్లాడుతూ, పరీక్షల లో మంచి ర్యాంకులు సాధించాలని, కష్టపడి చదవాలని, సమయం వృధా చేయకూడదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారీ మాట్లాడుతూ, తాను ఇదే కళాశాలలో చదువుకున్నానని, ఇదే కళాశాలల్లో ప్రిన్సిపాల్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 45 శాతం, రెండవ సంవత్సరంలో 72 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 80 శాతం టార్గెట్ గా నిర్ణయించామని తెలిపారు. అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదవాలని ప్రతీసారి విద్యార్థులకు తెలియజేస్తున్నమని అన్నారు. సమయం వృధా చేయకూడదని తెలిపారు. స్థానిక డాక్టర్లు నగదు ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ ను తిలకించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు కలెక్టర్ అందజేశారు. దాతలను శాలువా,మెమోంటో లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ జి.రవీందర్ రెడ్డి, డాక్టర్ ఆర్వీంద్, డాక్టర్ కృప, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 2025 నుండి ఫిబ్రవరి 22 2025 వరకు 48 కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఐదు మార్చ్ 2025 నుండి 25 మార్చ్ 2025 వరకు 38 కేంద్రాలలో థియరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు తేదీల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు ఆయా తేదీలలో పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ అన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని



విద్యుత్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాక్టికల్ థియరీ పరీక్షల నిర్వహణ సమయానికి ముందే వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు అసౌకర్యం కలవకుండా సమయానికి ముందే బస్సులను ఆయారూట్లలో నడపాలని తెలిపారు. అవసరమైన ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరిండెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ ను ఆదేశించారు.. ఆయా పరీక్షల కేంద్రాలకు వచ్చే పేపర్లను సజావుగా జరిగేందుకు అవసరమైన ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి కేటాయించాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు అందించడానికి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో సహా కేటాయి ంచాలని తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో పా రిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిం చాలని జిల్లా పంచాయతీ అధికారి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయా పరీక్ష కేంద్రాల నుండి వచ్చే జవాబు పత్రాలను పార్శీలను స్వీకరించి సంబంధిత అడ్రస్కు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి విక్టర్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఆర్టీసీ వైద్యశాఖ పోస్టల్ విద్యుత్ తదితర శాఖల అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరణ

**(మొదటి పేజీ తరువాయి)**

సూర్య దినపత్రిక 18 వసంతాలు పూర్తి చేసుకొని అభివృద్ధి చెందుతున్న సూర్య దినపత్రికకు అభినందనలు తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను అధికారులకు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మంచి కథనాలతో వార్తలతో సూర్య దినపత్రిక ప్రజల ముంగిట్లోకి రావడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలుగా ప్రజలతో మమేకమైన పత్రిక సూర్య పత్రిక అని అన్నారు. మానవీయత కథనాలతో పాటు అనునిత్యం ప్రతి శాఖకు సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించడంలో సూర్య పత్రిక ముందుంటుందన్నారు.సూర్య దినపత్రిక కేలండర్ తో పాటుడైరీ ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో సూర్య దినపత్రిక ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు అందిస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిపిఆర్ఓ భీమ్ సింగ్ సూర్యా దినపత్రిక ప్రతినిధులు సిద్ధిరాములు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కూలిన పాఠశాల ప్రహరీ గోడ..

**- పాఠశాలకు రక్షణ గోడ ఏర్పాటు చేయండి**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని జిల్లా ప్రభుత్వ పాఠశాల ప్రహ రి గోడ కూలిపో యింది. ఈ పాఠశాల ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటంతో విద్యార్థు లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం చేసే సమయంలో దుమ్ము, దూళి పాఠశాల ప్రాంగణాన్ని నిండుస్తోంది. ఈ పరిస్థితి విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాల వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. అంతేకాదు, పశువులు కూడా పాఠశాల ప్రాంగణంలోకి చొరబడుతుండటంతో పరిస్థితి మరింత అసౌకర్యకరంగా మారింది.ఈ సమస్యల వల్ల విద్యార్థులు ఏకాగ్రత కోల్పోతున్నారు, చదువుకు దూరమ వుతున్నారు. ఇది మౌలిక వసతుల లోపంతో కూడిన పరిస్థితిగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నతాధికారులను సత్వరమే స్పందించి పాఠశాల చుట్టూ రక్షణ గోడను నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు.పాఠశాలకు ప్రహరి గోడ నిర్మాణం చేయడం ద్వారా విద్యార్థులకు భద్రత కలిగే అవకాశముంది. ఇది దుమ్ము, దూళి, పశువుల సమస్యను పూర్తిగా తగ్గిస్తుం ది. విద్యార్థుల ఆరోగ్యం, చదువు మంచి వాతావరణంలో కొనసాగేందుకు రక్షణ గోడ అవసరం అని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు.

# బిచ్కుంద మైనారిటీ గురుకులాన్ని సందర్శించిన జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆర్ ఎల్ సి అధికారి

**- వసతులతో పాటు విద్య బోధన తీరుపై ఆరా**

**సూర్య బిచ్కుంద**

బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలను జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఆర్ ఎల్ సి కిరణ్ గౌడ్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన సదరు గురుకుల పాఠశాల కళాశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గురుకులంలో పూర్తిస్థాయిలో అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించేలా ప్రతి ఒక్కరు విస్తృత ప్రచారం చేసి సదరు గురుకుల పాఠశాల కళాశాల ద్వారా విద్యార్థులకు అందుతున్న మెరుగైన విద్య సదుపాయం పై అవగాహన పెంచి 100% విద్యార్థులు చేరేలా కృషి చేయాలని అన్నారు అంతేకాకుండా గురుకులంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేపట్టి ఉత్తీర్ణత శాతాన్ని పూర్తిస్థాయిలో మెరుగుపరచాలని అన్నారు విద్యార్థులకు శుచి రుచికరమైన భోజనంతోపాటు మెనూ అనుగుణంగా భోజన సదుపాయాలను అందించాలని గురుకుల ప్రిన్సిపాల్ హకీమ్ అన్నారు.



# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**(మొదటి పేజీ తరువాయి)**

మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను ్రామర్శిం చారు. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, నాయకులు రాజిరెడ్డి, కమలాకర్, ప్రభాకర్,నర్సారెడ్డి, తక్కల్ల రవీం దర్ రెడ్డి,,చంద్రం,పెద్ద మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ సాయ గౌడ్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు .

**పాస్ పోర్ట్ పోయినది**

సుతారి రాజు తండ్రి: సుతారి నారాయణ, వయసు: 43 సం॥ ఇం.నెం. 1- 12 గ్రా॥ అన్నారం మం॥ రాజంపేట, కామారెడ్డి జిల్లా వాసిని. నా యొక్క పాస్ పోర్ట్ P5761493 01-12-2016 expire: 30-11-2026 తేది: 10-10-2024 రోజున సాయంత్రం 5:00 నా సొంత గ్రామమైన అన్నారం నుం డి రాజంపేట మండలానికి బైక్ పై వెళ్తుండ గా ఎక్కడో పడిపోయింది. ఎవరికైనా కనిపి ంచిన ఎడల ఈ క్రింది నెంబర్‌కు సమా చారం ఇవ్వగలరు.

**ఫోన్ నం. 91773 36163**

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నూత్ పల్లి, తొండాకూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించాలని అన్నారు. అనంతరం తొండాకూర్ లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత సంవత్సరం పదవ తరగతిలో వచ్చిన ఫలితాలు గురించి అడిగి తెలుసు కున్నారు. ఈసారి నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిపేట్ తహసీల్దార్ ఆనంద్, ఎంపీఓ లక్ష్మీప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. మంగళవారం మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని కాచాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కమ్మరి అశోక్,నాయకులు తొగారి లింగం,భూమని స్వామి తదితరులు ఉన్నారు

# గృహహింస చట్టాలపై ఏఎన్ఎం,ఆశవర్కర్లకు అవగాహన

**సూర్య నాగిరెడ్డి పేట్**



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా మహిళా సాధి కారిక కేంద్రం భేటీ బచావో,బేటి పడావో ప్రోగ్రాం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట మండలం పబ్లిక్ హెల్త్ సెంటర్లో గర్భలింగ నిర్ధారణ నిషేధిత చట్టం,ఫోకస్ గురించి,మహిళాల చట్టాలపై,శారద జెండర్ స్పెషలిస్ట్,డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ శిరీష అవగాహన కల్పించారు.అలాగే మిషన్ శక్తి మరియు బిబిపి స్కీమ్స్ సుకన్య సమృద్ధి యోజన ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన గురించి ఫైనాన్షియల్ లిట్రసి సౌందర్య మహిళలకు పురుషులకు అవగాహన కల్పించారు.మరియు సఖి సిబ్బంది సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సాయవ్వ గృహహింస చట్టం సర్వీస్ గురించి వివరించి హెల్ప్ లైన్ నెంబర్ 100,1930,1098,14567 గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్,సూపర్వైజర్, ఏఎన్ఎం,ఆశా వర్కర్, పాల్గొన్నారు.

# వరి నాట్ల తరువాత రైతులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు

**సూర్య - మొపాల్**

నిజామాబాద్‌లో ప్రధాన పంటగా సాగు చేసుకునే వరి రైతుల జీవనాధారం. అయితే నాట్లు వేసిన తర్వాత పంటను విజయవంతంగా సాగు చేసుకోవాలంటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలిగించడం చాలా అవసరం. సరైన పద్ధతులను పాటించడం ద్వారా పంట దిగుబడిని పెంచుకోవడం మాత్రమే కాకుండా, రోగాలు, పురుగులు, వాతావరణ ప్రభావాలను కూడా ఎదుర్కోవచ్చు.

1. నీటి నిర్వహణ

నాట్ల తర్వాత మొదటి 15 రోజులు పొలంలో తగిన మోతాదులో నీటిని నిల్వ ఉంచాలి. ఒకే సమయంలో నీటి లేమి లేదా అధిక నీరు పంట పాడవుతుందని గుర్తించాలి. ప్రతి 2-5 సెం.మీ. తడిగా ఉండేలా చూసుకోవడం అవసరం.

2. ఎరువుల సమతుల్యం

నత్రజని, పొటాషియం, మరియు ఫాస్ఫరస్ లాంటి పోషకాలను సమయానికి అందించడం పంట పెరుగుదలకు ముఖ్యమైనది. మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల మోతాదును నిర్ణయించడం ఉత్తమం.



3. కలుపు నివారణ

కలుపులు పంటకు పోటీగా ఉండి, పోషకాలను హరించేస్తాయి. నాట్ల తర్వాత 20-25 రోజులలో కలుపులను తొలగించడం లేదా హెర్బిసైడ్స్ వాడడం ఉత్తమమైన పరిష్కారం.

4. రోగాల నివారణ

వరి పంటపై బ్లాస్ట్, ఆకు పురుగులు, చెరుకు పురుగులు వంటి రోగాలు అధికంగా దాడి చేసే అవకాశం ఉంటుంది. రోగాలు గుర్తించిన వెంటనే కార్బెండాజిమ్ లేదా క్లోరిపైరిఫాస్ వంటి మందులను ఉపయోగించాలి.

5. వాతావరణ ప్రభావం

వర్షాలు అధికంగా ఉన్నప్పుడు నీటిని పొలాల నుంచి బయటకు పంపించేందుకు డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎండ ఎక్కువగా ఉన్నపుడు నీటిని తగిన మోతాదులో అందించాలి.

6. జీవ సంరక్షణ పద్ధతులు

సేంద్రియ ఎరువులు మరియు జీవామృతం వాడడం వల్ల పంట ఆరోగ్యంగా ఉంటుంది. దీనితో పాటు, పంట భూమి సహజ గుణాలను బలంగా ఉంచవచ్చు.

7. పంట బీమా

ప్రభుత్వ పథకాలుగా అందుబాటులో ఉన్న ప్రధాన్ మంత్రి పంట బీమా యోజన లేదా రైతు బీమా వంటి పథకాల్లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలకు రక్షణ పొందవచ్చు.

సంక్షిప్తంగా

రైతులు పంట నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తే, ఖర్చులు తగ్గించడంతో పాటు దిగుబడిని పెంచుకోవచ్చు. వరి నాట్ల తర్వాత పంట పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం, మరియు నిపుణుల సూచనలు పాటించడం ద్వారా పంట సాగులో విజయవంతం కావచ్చు.

# విద్యార్థులు టెలి మానస్ సేవలను వినియోగించుకోవాలి

**- పరీక్షా కాలంలో విద్యార్థులు ఒత్తిడికి లోనూ కావొద్దులి**

**- డా. జి రమణ, జిల్లా మెంటల్ హెల్త్ ఆఫీసర్,(మానసిక వైద్యాధికారి)**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణ పరిధిలోని టెక్రియల్ లో గల %ఖ+దీఎ% (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో) మంగళవారం రోజు "పరీక్షకాలంలో విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాలు- మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు" అనే అంశంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మెంటల్ హెల్త్ ఆఫీసర్ డా. జి రమణ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు దేవునిపల్లి మెడికల్ ఆఫీసర్ డా. జోహ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డా. జి రమణ మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టుల వారీగా ఒక ప్రణాళిక బద్ధంగా రూపకల్పన చేసుకుని సమయానుసారంగా చదువుకోవాలని తెలిపారు. టీనేజ్ వయసులో వచ్చే అవరోధాలను



అధిగమించాలని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లకు బానిస కావద్దని,కుటుంబ ఆర్థిక సమస్యల పట్ల ఒత్తిడికి లోనూ కావొద్దని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఏర్పరుచుకొని చదువుకోవడానికి ఒక వాతావరణాన్ని సృష్టించుకోవాలన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే మరొక్క అవకాశం ఉంటుందని, తొందరపడి ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో టెలి మానస్ సేవలను ఉపయోగించుకోవాలి నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. చుట్టుపక్కల, బంధువుల్లో మానసిక సమస్యలున్న వ్యక్తులను గమనించి ఉపాధ్యాయులకు గానీ దగ్గరలో వున్న ఆశాలకు గానీ తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఎటువంటి మానసిక సమస్యలు ఎదురైనా దగ్గర్లోని వైద్యులను సంప్రదించాలని లేదా టెలి మానస్ ద్వారా ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఖ+దీఎ% ప్రత్యేకాధికారి లావణ్య, జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్, ఆరోగ్య కార్యకర్త సుజాత, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, స్వప్న,సృజ న,శిరీష,పుష్పలత, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్టీ యు ఆధ్వర్యంలో యుపిఎస్ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

**సూర్య ఎల్లారెడ్డి**

కేంద్ర ప్రభుత్వం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓ పి ఎస్ విధానాన్ని తీసివేస్తూ ఫస్ట్ ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ విధానాన్ని తీసుకు వస్తున్న సందర్భంగా యుపిఎస్ కు వ్యతిరేకంగా మండల రెవెన్యూ, ట్రెజరీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిరసన లు తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కుంట ఎల్లారెడ్డి మాట్లాడుతూ 2004 నుండి ప్రభుత్వ ఉద్యోగులగా నియామకం అయ్యే వారికి పాత పెన్షన్ ఓ పి ఎస్ తీసివేసి సిపిఎస్ తీసుకువచ్చారు. సిపిఎస్ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసామనీ అన్నారు.మాకు ఓ పి ఎస్ వచ్చేదాకా విశ్రమించేది లేదనీ రాష్ట్ర ప్రభుత్వాని కి తెలియజేస్తున్నాము. అదేవిధంగా సిపిఎస్ ను



తీసివేసి ఓ పి ఎస్ విధానాన్ని తీసుకరవాలని ఉద్యమాలు చేస్తే కొత్తగా, యుపిఎస్ అనే విధానాన్ని తీసుకరావడానికి ప్రయత్నాలు చెస్తున్నారు. మేము ఓ పి ఎస్ వచ్చేదాకా పోరాటాలు చేస్తామని యుపిఎస్ ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అని అన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ చరణ్ సింగ్ మాట్లాడుతూ ఈ సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగుల బ్రతుకులు అగమైతే యుపిఎస్ వల్ల ప్రాణాలే పోతాయి అన్నారు.ఈ రెండు విధానాల వల్ల ఉద్యోగులకు ఎలాంటి ఉపయోగం ఉండదని ఓ పి ఎస్ విధానమే బాగుంటుందనీ అన్నారు ఓ పి ఎస్ వచ్చేవరకు మా పోరాటాలు ఆగవని మరోసారి తెలియజేస్తున్నాము అని చెప్పారు. ఇప్పటికీ అనేక రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ , పంజాబ్, ల లో రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ ను రద్దు చేశాయి, ఇటీవల కర్ణాటకలో



జరిగిన ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి సిపిఎస్ ని రద్దు చేస్తున్న రాష్ట్రాలు విషయం తెలిసినదే అని అన్నారు, దీనికి సంబంధించిన (ఎస్ ఓ పి ) స్టాండ ర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ వెలువడాల్సి ఉంది, ఇప్పటికే సిపిఎస్ రద్దు కోసం వివిధ ఉద్యోగ సంఘాలు రకరకాల ఆందోళన చేపడుతున్నాయి, వీటిని దృష్టిలో ఉంచుకొని సిపిఎస్ ను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కుంట ఎల్లారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ చరణ్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ వాణి, లావణ్య,సరిత, శ్రీకాంత్,రాజు, వెంకటలక్ష్మి,ట్రెజరీ రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిల్లల పోషణ పట్ల సంఘ సభ్యులకు అవగాహన

**సూర్య రాజంపేట**



పిల్లల పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కొండాపూర్ ఐకెపి సీసీ భాగయ్య సూచించారు. మంగళవారం కొండాపూర్ క్లస్టర్ లోని శ్రీ శక్తి గ్రామ సంఘం పిల్లల ఆరోగ్యం పై సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా 5సంవత్సరాల లోపు చిన్న పిల్లలో - పోషణ పై అవగాహనా కల్పించారు. పిల్లలలో పోషణ లోపిస్తే అనారోగ్యానికి గురవుతారని తెలిపారు.. అనారోగ్యానికి గురైన పిల్లలకు తల్లి పాలు, టీకాలు, మందులు, పోషణ పదార్థాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి. లావణ్య. కోశాధికారి కారి రాజమణి. సీసీ భాగయ్య.వి ఓఏ. రజిత పాల్గొన్నారు.

## జల్ జీవన్ ఉమెన్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**సూర్య రాజంపేట**



రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా షుగర్, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధులు ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడవలసిన మందులు, తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. ఈ వ్యాధులు వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని, రోజూ ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తే ఈ సమస్యలను కొంత మేర తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.అలాగే, మన ఆహారంలో రసాయన ఎరువులు, పురుగు మందులను తగ్గించే ప్రయత్నం చేయడం ద్వారా ఈ వ్యాధులు రాకుండా ఉండే అవకాశముందని అన్నారు. స్వచ్ఛమైన ఆహారం తీసుకోవడం ఎంతగానో ఉపకరిస్తుందని సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యేను కలిసిన లింగంపేట్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ను కలిశారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి మండల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యేని కలిసిన వారు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూల్ సింగ్,గోపాల్, ఎల్లారెడ్డి నియోజకవర్గం యూత్ కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు రమేష్ ఉన్నారు.

## కులగనన నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి.

**సూర్య ముప్కాల్:**

సమగ్ర కుల గణన- 2024 నిర్వహించిన ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే తమ తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్న రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం సరికాదని వెంటనే చెల్లించాలని అదేవిధంగా సర్వే చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ ప్రభాకర్ యూ రమేష్ లు ఉన్నారు.

## శ్రీ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పైడి

**సూర్య మాక్లూర్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ని మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పెండ్లి రోజు సందర్భంగా శ్రీ వారిని దర్శించు కున్నానని ఈ సందర్భంగా నియో జకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# దోమకొండ గత గ్రామపంచాయతీ కార్యదర్శి సౌజన్య పై డి ఎల్ పి ఓ విచారణ

**- నిధుల, విధుల, అనధికార అనుమతులపై విచారణ - గ్రామపంచాయతీలో నిధులను పై పలు ఆరోపణలు**

సూర్య కామారెడ్డి /దోమకొండ

దోమకొండ గ్రామంలో గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన సౌజన్య ప్రస్తుతము బిక్నూర్ మండలంలోని బాగిర్తి పల్లెలో పంచాయతీ కార్యదర్శినిగా విధులు కొనసాగిస్తున్నారు. ఆమె పై దోమకొండ గ్రామ పంచాయితీలో విధులు, నిధులు నిర్వహణపై గ్రామ పంచాయితీలో గ్రామంలోని నిర్మాణ అనుమతులపై, పలు ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ కు అందగా కామారెడ్డి డివిల్పిఓ శ్రీనివాస్ మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ రికార్డులు పరిశీలన చేసి విచారణ చేపట్టి నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డుల తనిఖీ చేయగా అవకతవకలు ఉన్నట్లు కనుగొన్నామని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ నియమ నిబంధనల ప్రకారం పనులు చేయలేదని, నిర్మాణ అనుమతులు చేతి వ్రాత పద్ధతిలో ఇస్తూ గ్రామపంచాయతీ నిబంధనలను అనుసరించకుండా అనుమతులు ఇచ్చినట్లు కొన్ని కనుగొన్నామని ఆయన అన్నారు. చెక్కులు నిబంధనలకు



విరుద్ధంగా జారీ చేసినట్లు కనుగొన్నామన్నారు. గ్రామంలో పెట్రోల్ బంకు అనుమతులు, దస్తావేజు దస్తావేజులు లేని గోదాము నిర్మాణ అనుమతులు, రైస్ మిల్లుల నిర్మాణ అనుమతులు, ఇంటి నిర్మాణ అనుమతులు ఆన్లైన్ పద్ధతిలో, డిటిసిపి లేఅవుట్ ఉన్నవాటికే ఇవ్వాల్సి ఉండగా చేతి వ్రాత ద్వారా ఇష్టానుసారంగా అనుమతులు మంజూరు చేసి ఇచ్చినట్లు విచారణలో తెలయని ఆయన తెలిపారు. దోమకొండ లో రెండు పెట్రోల్ బంకులు ఉండగా వాటికి ఆన్లైన్ అనుమతులు లేనట్లు విచారణలో గుర్తించామని వారు అన్నారు. వీటిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపడుతున్నా మని కామారెడ్డి డి ఎల్ పి ఓ శ్రీనివాస్ చరావణిలో తెలిపారు. పనులు చేసిన వారికి, గ్రామపంచాయతీ అవసరం నిమిత్తం కొనుగోలు చేసిన వస్తువులకు క్లియర్ కానీ చెక్కులు ఇవ్వడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామ పంచాయతీలో నిధులను స్వాహా చేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సమగ్ర విచారణ జరిపి గ్రామపంచాయతీ నిధులను గ్రామపంచాయతీని సక్రమ మార్గంలో నడిపించుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. బాధితులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సామాన్యులకు అన్ని రకాల అనుమతులు ఉండాలని ఆటంకాలు పెట్టే అధికారులు ఉన్నవారికి బడా బాబులకు సులువుగా అనుమతులు ఇవ్వడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దోమకొండ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 100 కోట్ల రూపాయలతో జిల్లాలో ఉపాధి హామీ పనులు చేశాం.

## - డీ ఆర్ డీ వో సురేందర్

సూర్య నాగిరెడ్డి పేట్

జిల్లాలో ఇప్పటివరకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు సుమారు 100 కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ రకాల పనులు చేసినట్టు డీఆర్ డీవో సురేందర్ తెలిపారు. ఆయన మంగళవారం నాగిరెడ్డి పేటలో నిర్వహించిన 15 వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలో 73 కోట్ల 69 లక్షల రూపాయల వ్యయంతో ఉపాధి హామీ కూలీల ద్వారా పనులు జరిపించినట్టు ఆయన తెలిపారు. వెజ్ కాంపోనెంట్ ద్వారా 19 కోట్ల రూపాయలతో వివిధ రకాల పనులు చేసినట్టు ఆయన తెలి



పారు. జిల్లాలో ఇప్పటివరకు ఉపాధి హామీ ద్వారా 1 లక్ష 10 వేల 903 కుటుంబాలకు పనులు కల్పించినట్టు తెలిపారు. 37 లక్షల 97 వేల 903 పని దినాలను కల్పించడం జరిగిందని, 551 కుటుంబాలకు వందరోజుల పనులు కల్పించినట్లు ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ ద్వారా ప్రజలకు, గ్రామానికి ఉపయోగ కరంగా ఉండేలా ఫార్మేషన్ రోడ్లు , పాం పండ్ , తదితర పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు 15 రోజుల్లో డబ్బులు చెల్లించేలా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉపాధి హామీ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు రావాల్సిందని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ ద్వారా మూడు కోట్ల 10 లక్షల రూపాయల వ్యయంతో 130 పనులు జరిపినట్లు తెలిపారు. దీనికి సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఉపాధి హామీ ఏపీవో సాయిలు, ఎస్ ఆర్ పీ తిరుపతి, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు న్యాయం చేయాలని అంత్యక్రియల నిలిపివేత

సూర్య- బిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి, మల్లుపల్లి గ్రామాల్లో మంగళవారం పోలీసుల బందోబస్తు నిర్వహించారు. మల్లుపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు మాలే నారాయణ సంగారెడ్డి జిల్లాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. నారాయణ పిల్లలకు న్యాయం జరిగేంతవరకు అంత్యక్రియలు నిర్వహించేది లేదని గ్రామస్తులు, బంధువులు భీష్మించుకు కూర్చుండడంతో ఆయన అంతక్రియలు ఆలస్యంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే నారాయణ మృతదేహాన్ని సంగారెడ్డిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం గ్రామానికి తీసుకువచ్చే సమయంలో నారాయణ మృతదేహాన్ని హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన రాకేష్ ఇంటి వద్ద వేస్తామని గ్రామస్తులు, బంధువులు అనడంతో మల్లు పల్లి గ్రామంతో పాటుగా రామేశ్వర్ పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం నుండి పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. దీంతో ఇరు గ్రామాల పెద్దలు సమావేశమై నిందితుడు రాకేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి నారాయణ పిల్లలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన అనంతరం నారాయణ అంత్యక్రియలను మల్లుపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియలు సజావుగా జరగడంతో పోలీసులు ఇరు గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# బిచ్కుంద మండలంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి

**- అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పథకం**

**- నిర్లక్ష్యం నీడలో అధికారుల వ్యవహారం**

సూర్య బిచ్కుంద

బిచ్కుంద మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గత వారం రోజుల నుంచి తీవ్ర రూపంలో నేటి ఎద్దడి కారణంగా ప్రజలు పలు అవస్థలు ఎదుర్కొంటున్నారు కారణం మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యము ఏమో తెలియదు కానీ గత వారం రోజుల నుంచి మంచి నీటి సరఫరా వ్యవస్థ లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల పరిస్థితి దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి మంచినీటి సరఫరా లేని కారణంగా ఇటు తాగడానికి తాగునీరు లేక అటు వాడుకోవడానికి వాడకం నీరు లేక గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల్లో పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయం బోరు బావుల నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లి మంచినీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదురోడమే కాకుండా మండల కేంద్రాల్లోని సైతం మిషన్ భగీరథ మంచినీటి సరఫరా లేకపోవడంతో కొందరు త్రాగడానికి మంచినీటిని ఆయా నీటి శుద్ధి కేంద్రాల ద్వారా ఒక్కోవాడలకు 20 రూపాయలు ఆ పైచిలుకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ఈ విషయమై మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అధికారులకు ఎన్ని మాటలు మొరపెట్టుకున్న వారు సైతం ఇది వాదువో అంటూ కాలయాపన చేస్తూ మంచినీటి సరఫరాలో తమ నిర్లక్ష్యాన్ని చూపి తమకు మంచినీటి సరఫరా లో తాగునీటి తాగునీరు లేరు ఇబ్బందులు పాలు చేస్తున్నారే అని ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా తమకు కనీసం సౌకర్యాలు అయినటువంటి మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచి తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్ కు చెందిన బేగరి పౌవులవ్వ భర్త షేక్ అహ్మద్ వయస్సు (47) ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మటన్ అమ్ముతూ జీవిస్తున్నాడు. షేక్ అహ్మద్ గత 5 సంవత్సరాల నుండి తన మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో పిచ్చి పిచ్చి గా ప్రవర్తిస్తున్నాడు. ఈనెల 24వ తేదీ ఉదయం 11.00 గంటలకు షేక్ అహ్మద్ బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూకిలభించక పోవడంతో షేక్ అహ్మద్ భార్య పౌవులమ్మ మంగళవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఎవరికైనా షేక్ అహ్మద్ ఆచూకీ తెలిస్తే ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.



# అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తాం

**- ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు**

సూర్య కామారెడ్డి

అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అంది స్తామని ఎక్సైజ్ సూపరి ంటెండెంట్ హనుమంతరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులస్తులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌడ సమస్యల పరిష్కారానికి జై గౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, తలమడ్ల మురళి గౌడ్ పాల్గొన్నారు.



# బడి బయట విద్యార్థులు కౌన్సిలింగ్‌తో బడిలో చేరిక

సూర్యలింగంపేట్

బడి బయట విద్యార్థులను కౌన్సిలింగ్ తో బడిలో చేర్పించినట్లు లింగంపేట్ మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పడమటి రాజు తెలిపారు. ఆయన మంగళవారం సర్వేలో బాగంగా లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి తాండాను సందర్శించి దేవి సింగ్ అనే విద్యార్థి ఆరో తరగతి చదువుతు బడి మానేయడంతో విద్యార్థి ఇంటికి వెళ్ళి ఇన్ని రోజులు స్కూలుకు ఎందుకు రాలేదని అడగగా అతని నాన్న చనిపోయాడని అమ్మకి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇంటి వద్దనే ఉండాల్సి వచ్చిందని విద్యార్థి తెలిపారని ఆయన అన్నారు. విద్యార్థి తల్లికి కౌన్సిలింగ్ ఇచ్చి మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ సజ్జన్పల్లి పాఠశాలలో విద్యార్థిని జాయిన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఎక్కపల్లి తాండ ప్రధానోపాధ్యాయులు నాంపల్లి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవి, పరువయ్య, ప్రతిమ, సమత, రాజు, సంగమేశ్వర్ లు పాల్గొన్నారు.

# శ్రీ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పైడి

సూర్య మాక్లూర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ని మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పెండ్లి రోజు సందర్భంగా శ్రీ వారిని దర్శించు కున్ననాని ఈ సందర్భంగా నియో జకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు ఆయన తెలిపారు.